క్లుప్తంగా

మౌనికను ఆదర్శంగా తీసుకోవాలి



మౌనికను సత్కరిస్తున్న కళాశాల యాజమాన్యం, సిబ్బంది

చీపురుపల్లి: ప్రపంచ టెన్నీకాయిట్ చాంపియన్ షిప్‌లో బంగారు పతకం సాధించిన రెడ్డి మౌనికను యువత ఆదర్శంగా తీసుకోవాలని స్థానిక ఎస్.వి.ఆర్ డిగ్రీ కళాశాల కరెస్పాండెంట్ ఆదినారాయణ అన్నారు. శుక్రవారం ఆ కళాశాలలో మౌనికను ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి గడించిన మౌనిక ఎస్.వి.ఆర్ డిగ్రీ కళాశాలలో చదువుతుండడం తమకెంతో గర్వంగా ఉందన్నారు. కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

కార్మికులకు ఆసరాగా 'ఈ-శ్రమ్'



సచివాలయ సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న లేబర్ ఆఫీసర్ కొండలరావు

చీపురుపల్లి రూరల్ (గరివిడి): అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు ఈ-శ్రమ్ పథకం ఆసరాగా నిలుస్తుందని చీపురుపల్లి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ బి.కొండలరావు అన్నారు. గరివిడి మండలంలోని కోనూరు, అర్తమూరు, దేవాడ సచివాలయాల్లో ఈ-శ్రమ్ కార్డుల నమోదుపై సిబ్బందికి శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు ఈ-శ్రమ్ పోర్టల్లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ఎవరైనా ప్రమాదవసాత్తు మరణిస్తే రూ.2 లక్షల బీమా, అంగవైకల్యం పొందితే లక్ష రూపాయల బీమా వర్తిస్తుందన్నారు. క్లెయిమ్ కోసం 14434 నంబర్‌కు ఫోన్ చేయాలని, వివరాలకు 92927 56008 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు .

ఓపీఎస్ అమలు చేయాలి



నిరవధిక దీక్ష చేస్తున్న యూటీఎఫ్ జిల్లా కోశాధికారి భాస్కరరావు, తదితరులు

గజపతినగరం: ప్రభుత్వ ఉద్యోగులకు సీపీఎస్, జీపీఎస్‌లను రద్దు చేసి ఓపీఎస్(పాత పింఛన్ పథకం) విధానాన్ని అమలు చేయాలని యూటీఎఫ్ జిల్లా కోశాధికారి చింత భాస్కరరావు కోరారు.పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ మండల కేంద్రంలో యూటీఎఫ్ శుక్రవారం చేపట్టిన నిరవధిక దీక్షలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈనెల 26వ తేదీన జిల్లా కేంద్రంలో నిరవధిక నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు.యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వి.రాధా భవాని, రాష్ట్ర కౌన్సిలర్ కె.అప్పారావు,జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ జీ.వి.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎంయూ గేటు సమావేశం



ఎస్.కోట ఆర్టీసీ డిపో వద్ద గేటు ధర్నా చేస్తున్న ఎన్ఎంయూ కార్మికులు

శృంగవరపుకోట: స్థానిక ఆర్టీసీ డిపోలో శుక్రవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఎన్ఎంయూ(నేషనల్ మజ్దూర్ యూనియన్) కార్మికులు గేటు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్ఎంయూ నేతలు మాట్లాడుతూ జోనల్ కమిటీ పిలుపు మేరకు జోన్‌లలో ఉన్న సమస్యల పరిష్కారానికి కోసం 19, 20వ తేదీల్లో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమాలు, సమస్యలపై గేటు సమావేశాలు నిర్వహించామని చెప్పారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పి.సత్యం, జోనల్ వైస్ ప్రెసిడెంట్ జి.ఎస్.రాజు, డిపో సెక్రటరీ ఎ.రాజయ్య, గ్యారేజీ సెక్రటరీ కె.ఆనంద్, జాయింట్ సెక్రటరీ సీహెచ్.ఎస్.వి.ఆర్.మూర్తి తదితరులు పాల్గొ న్నారు.


సారా తయారు చేస్తే కఠిన చర్యలు



పతివాడపేట గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఈబీ అధికారులు

మెరకముడిదాం: సారా తయారు చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవని చీపురుపల్లి ఎస్ఈబీ సీఐ పి.ఉమామహేశ్వరరావు హెచ్చరించారు. సారా తాగడం వల్ల కలిగే దుష్ప్రభావాలపై మండలంలోని పతివాడపేట గ్రామంలో శుక్రవారం రాత్రి అవగాహన కల్పించారు. సీఐ మాట్లాడుతూ ఆరోగ్యాన్ని పాడు చేసే సారా జోలికి పోయి జీవితాలు నాశనం చేసుకోవద్దని చెప్పారు. అంతకుముందు ఎస్ఈబీ సిబ్బంది గ్రామంలో ర్యాలీ చేశారు. ఎస్ఐ సత్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సరస్వతీ నమోస్తుతే..



చీపురుపల్లి: చీపురుపల్లిలోని కనకమహాలక్ష్మి ఆలయంలో సరస్వతీదేవి అవతారంలో అమ్మవారు



బొండపల్లి: దేవుపల్లిలోని రాజరాజేశ్వరిదేవీ ఆలయంలో జ్ఞాన సరస్వతీ దేవిగా దర్శనమిస్తున్న అమ్మవారు



చీపురుపల్లి: పుర్రేయవలసలోని మానసాదేవి నాగశక్తి ఆలయంలో సరస్వతీదేవిగా అమ్మవారు



చీపురుపల్లి: చీపురుపల్లి కనకమహాలక్ష్మి దేవస్థానంలో సామూహిక కుంకుమార్చనలు



లక్కవరపుకోట: ఎల్.కోటలోని దుర్గాదేవి మండపం వద్ద చిన్నారులతో సామూహిక అక్షరాభ్యాసం చేయిస్తున్న తల్లిదండ్రులు



జామి: లొట్లపల్లిలోని దుర్గాదేవి మండపం వద్ద కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు



వేపాడ: బానాదిలో విద్యార్థులకు పెన్నులు, నోట్ పుస్తకాలు అందజేస్తున్న దాతలు



కొత్తవలస: కొత్తవలసలోని దుర్గాదేవి ఆలయంలో పెన్నులతో అమ్మవారికి అలంకరణ



దత్తిరాజేరు: చౌదంతివలసలోని ఉయ్యాల మహాకామేశ్వరీ దేవి ఆలయం వద్ద విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేస్తున్న అర్చకుడు సూర్యనారాయణశర్మ

శరన్నవరాత్రి ఉత్సవాలు గజపతినగరం, ఎస్.కోట, చీపురుపల్లి నియోజకవర్గాల్లో వైభవంగా సాగుతున్నాయి. పట్టణాలు, పల్లెల్లోని అమ్మవారి ఆలయాలు, దుర్గాదేవి మండ పాల్లో శరన్నవరాత్రుల్లో భాగంగా ఆరో రోజు శుక్రవారం అమ్మవారు సరస్వతీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయాలతో పాటు, మండపాల వద్ద చిన్నారులతో సామూ హిక అక్షరభ్యాసాలు చేయించారు. మహిళలు కుంకుమ పూజలు చేశారు. విద్యార్థులకు దాతలు, ఆలయ కమిటీల సభ్యులు పెన్నులు, నోట్ పుస్తకాలు,పెన్సిళ్లు, ఇతర విద్యాసామగ్రి అందించారు. పలుగ్రామాల్లో ఉత్సవ కమిటీల ఆధ్వ ర్యంలో అన్నదానం నిర్వహించారు.

– బొండపల్లి/ జామి/వేపాడ/ దత్తిరాజేరు/ కొత్తవలస/లక్కవరపుకోట/ చీపురుపల్లి/దత్తిరాజేరు



కొత్తవలస: కొత్తవలసలోని విజ్ఞానభారతి స్కూల్‌లో సామూహిక అక్షరాభ్యాసాలు

సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం

- ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవంలో ఎస్.కోట , గజపతినగరం ఎమ్మెల్యేలు కడుబండి, అప్పలనరసయ్య

జామి: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నెలకొల్పిన గ్రామసచివాలయ, వలంటీర్ వ్యవస్థలను దేశంలోని ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదర్శంగా తీసుకుంటు న్నాయని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నా రు. మండలంలోని కలగాడ గ్రామంలో రైతుభరోసా కేంద్రం(ఆర్బీకే), చింతాడలో గ్రామ సచివాల యం నూతన భవనాల ను జేసీసీ చైర్‌పర్సన్ శోభా స్వాతిరాణితో కలిసి శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈసంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ సేవల కోసం మండల, జిల్లా కేంద్రాల్లోని ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రజ లు తిరగాల్సి వచ్చేదని, నేడు ప్రభు త్వ సేవలన్నీ సచివాలయాల ద్వారా గ్రామాల్లోనే అందుతున్నా యని చెప్పారు. ఆర్బీకేల ద్వారా రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందిస్తున్నామని, హెల్త్‌వెల్‌నెస్‌సెంటర్ల ఏర్పాటు తో వైద్యసేవలు చేరువయ్యాయని వివరించారు. నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠ శాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆస్పత్రులను ఆధునికీకరిస్తున్నామని, మౌలిక సదుపాయాలు మెరుగుపరు స్తున్నామని తెలిపారు. అర్హులం దరికీ పారదర్శకంగా పథకాలు మంజూరు చేస్తున్నామని, పథకాల కోసం ఎవరి సిఫార్సులూ అవసరం లేదని, ఎవరికీ రూపాయి లంచం ఇవ్వాల్సిన పని లేదని అన్నారు. ఎంపీ పీ సబ్బవరపు అరుణ, జెడ్పీటీసీ గొర్లె సరయు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గొర్లె రవికు మార్, డీసీసీబీ డైరెక్టర్ పాండ్రంకి సంజీవి, జేసీఎస్ కన్వీనర్ శీరెడ్డి చందునా యుడు, చింతాడ, కలగాడ గ్రామాల సర్పం చ్‌లు, ఎంపీటీసీలు అప్పాన సుబ్రహ్మణ్యం, పి.నరసింహనాయుడు, చొక్కాకుల రమణమ్మ, పలు గ్రామాలు సర్పంచ్‌లు, నేతలు కిలారి సూర్యారావు, ఎన్నింటి శేషు, చెల్లూరి సూరి బాబు, నాగేశ్వరరావు, జి.అప్పలనాయుడు, సూర్యనారాయణ,ఎంపీడీఓ ఎం.సతీష్, తహసీల్దార్ జి.హేమంత్‌కుమార్, ఏఓ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

ప్రజల వద్దకే పాలన

మెంటాడ(గజపతినగరం రూరల్): ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా పాలనను ప్రజలకు చేరువ చేశారని గజపతి నగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. మండలంలోని ఎం.కొత్తవలసలో రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనం, రంగుపురంలో రూ.23 లక్షలతో నిర్మించిన రైతుభరోసా కేంద్రం భవనం, రూ.20 లక్షలతో నిర్మించిన వెల్‌నెస్ కేంద్రాలను ఎమ్మెల్సీ పెనుమత్స సూర్యనారాయణ రాజు(సురేష్ బాబు)తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే అప్పలనరసయ్య మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యాన్ని సీఎం జగన్ సాకారం చేశారని అన్నారు. రంగుపురం, ఎం.కొత్తవలస సర్పంచ్‌లు కర్రి లక్ష్మణ, గెడ్డపు కృష్ణకుమారి, ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక, జెడ్పీటీసీ గార తవుడు, తహసీల్దార్ అరుణ, పీఏసీఎస్ అధ్యక్షుడు కరణం ఆదినారాయణ, ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాల నాయుడు, వైఎస్సార్‌సీపీ కన్వీనర్ బూడి వెంకటరావు, మండల నాయకులు సురేష్, జేసీఎస్ కన్వీనర్ సుబ్రహ్మణ్యం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



మెంటాడ(గజపతినగరం రూరల్): ఎం.కొత్తవలసలో సచివాలయ భవనం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే అప్పలనరసయ్య,ఎమ్మెల్సీ సురేష్ బాబు



జామి:చింతాడలో సచివాలయ భవవాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, చిత్రంలో జేసీసీ చైర్‌పర్సన్ స్వాతిరాణి

సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

- ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రఘురాజు

వేపాడ: సర్వసభ్య సమావేశాల్లో ప్రజాప్రతినిధులు తెలిపిన సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు అధ్యక్షతన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మండలసర్వ సభ్య సమావేశానికి ఎమ్మెల్సీ అతిథిగా హాజరయ్యారు. అధికారులు తమ శాఖల వారీగా నివేదికలు చదివి వినిపించగా...సభ్యులు తమ గ్రామాల్లో సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ మారిక గ్రామంలో పాఠశాలకు ఉపాధ్యాయులు సరిగారావడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని, అరిగిపాలెంలో గృహాల మంజూరు సమస్య, మారిక గ్రామ రోడ్డు తదితర సమస్యల పరిష్కారంపై దృష్టిసారించాలని సంబంధిత అధికారులకు సూచించారు. వావిలపాడు, వేపాడ గ్రామాలకు త్రీఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్లు, అరిగిపాలెం, బానాది, కుమ్మపల్లి, ఎస్.కె.ఎస్.పురం, వీలుపర్తి తదితర గ్రామాలకు సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరయ్యాయని ఏఈ సూరిబాబు తెలిపారు. ఎంపీపీ సత్యవంతుడు మాట్లాడుతూ బానాది, నీలకంఠరాజపురం ఎంపీటీసీ సెగ్మెంట్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. వేపాడ పీహెచ్‌సీ పరిధిలోని 12 సచివాలయాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను విజయవంతంగా నిర్వహించినందుకు వైద్యాధికారి ధరణిని ప్రజాప్రతినిధులు అభినందించారు.డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడు, జెడ్పీటీసీ ఎస్.అప్పారావు, వైస్ ఎంపీపీలు అడపా ఈశ్వరావు, దాయిరి ముత్యాలమ్మ, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకటరావు ఎంపీడీఓ పట్నాయక్, తహసీల్దార్ ప్రసన్నకుమార్, ఏపీఓ ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నకు మరోసారి పట్టం కడదాం

- 'గడప గడపకు మన ప్రభుత్వం' లో ఎమ్మెల్యే అప్పలనరసయ్య, ఎమ్మెల్సీ సురేష్ బాబు



మెంటాడ(గజపతినగరం రూరల్): లబ్ధిదారులకు పథకాల బుక్‌లెట్‌లను అందజేస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య, ఎమ్మెల్సీ సురేష్‌బాబు

మెంటాడ(గజపతినగరం రూరల్): ప్రజారంజక పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని 2024ల్లో రెండోసారి ముఖ్యమంత్రిగా పట్టం కడదామని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, ఎమ్మెల్సీ పెనుమత్స సూర్యనారాయణరాజు (సురేష్ బాబు) అన్నారు. గజపతినగరం మండలంలోని రంగుపురం, ఎం.కొత్తవలస గ్రామాల్లో శుక్రవారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీకి ఆయా గ్రామాల ప్రజలు ఘనస్వాగతం పలికారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఇంటింటికీ వెళ్లి ప్రభు త్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, ఆయా పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలనే ఉద్దేశంతో సీఎం జగన్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకానికి ఊహించ నంత స్పందన వస్తోందని, జగన్‌మోహన్‌రెడ్డి ఏం కార్యక్రమం చేపట్టినా అది రాష్ట్ర ప్రజలకు శతశాతం ఉపయోగకరంగా ఉంటుందన్నారు. విద్య, వైద్యరంగాలకు సీఎం జగన్ ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. రంగుపురం, ఎం.కొత్తవలస సర్పంచ్‌లు కర్రి లక్ష్మణ, గెడ్డపు కృష్ణకుమారి, ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక, జెడ్పీటీసీ గార తవుడు, తహసీల్దార్ అరుణ, పీఏసీఎస్ అధ్యక్షుడు కరణం ఆదినారాయణ, ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, వైఎస్సార్‌సీపీ కన్వీనర్ బూడి వెంకటరావు, మండల నాయకులు సురేష్, జేసీఎస్ కన్వీనర్ సుబ్రహ్మణ్యం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా పథకాలు

గుర్ల: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని జెడ్పీటీసీ శీర అప్పల నాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పొట్నూరు సన్యాసి నాయుడు, డీఎల్‌డీఏ చైర్మన్ బెల్లాన బంగారు నాయుడు అన్నారు. మండలంలోని శేషపుపేటలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు ఇంటింటికీ వెళ్లి పథకాలను వివరించారు. వైఎస్సార్‌సీపీ మండలఅధ్యక్షుడు జమ్ము స్వామి నాయుడు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయండి



కౌలు రైతుల రుణాలు గురించి గొట్లాం యూనియన్ బ్యాంకు మేనేజర్‌తో మాట్లాడుతున్న జేడీ రామారావు

బొండపల్లి: కౌలు గుర్తింపు కార్డులు ఉన్న రైతులందరికీ బ్యాంకులు వ్యవసాయ రుణాలు మంజూరు చేయాలని వ్యవసాయశాఖ జేడీ వి.టి.రామారావు కోరారు. మండలంలోని గొట్లాం గ్రామంలో యూనియన్ బ్యాంకు బ్రాంచ్ మేనేజరు మల్లేశ్వరరావును శుక్రవారం వ్యవసాయ అధికారులతో కలిసి కౌలు రైతులకు రుణాల మంజూరుపై ఆరా తీశారు. ఇంత వరకు రుణాల కోసం ఎంతమంది వివరా లను ఆన్‌లైన్ చేశారో తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించిన గుర్తింపు కార్డులు ఉన్న కౌలు రైతులకు త్వరగా రుణాలును మంజూరు చేయాలని సూచించారు. అనంతరం మండలంలోని నెలివాడ గ్రామంలో ఎండిపోయే స్థితికి చేరుకున్న వరి పైరును పరిశీలించారు. పంట ను కొద్దిరోజుల పాటు ఏవిధంగా కాపాడుకోవచ్చునో రైతులకు వివరించారు. 13-0-45 మల్టికే ద్రావణాన్ని లీటర్ నీటికి 5 గ్రాము లు కలిపి ఎకరానికి 200 లీటర్ల నీటిని పిచికారీ చేయాలని చెప్పారు. ఈ విధంగా చేయడం వల్ల 10 నుంచి 12 రోజుల పాటు నీటి ఎద్దడి నుంచి పంటను కాపాడుకోవచ్చని తెలిపారు. గజపతినగరం సబ్ డివిజన్ ఏడీఏ కె.మహారాజన్, ఏఓ పి.వి.మల్లికార్జునరావు, ఏఈఓ సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కషాయాల తయారీపై అవగాహన



బాడాంలో కషాయాల తయారీపై అవగాహన కల్పిస్తున్న ప్రకృతివ్యవసాయ అధికారులు

మెరకముడిదాం: పంటలను ఆశించే చీడపీడల నివారణకు ఉపయోగించే కషాయాల తయారీపై మండలంలోని బాడాం, గాతాడ గ్రామాల రైతులు, మహిళా సంఘాల సభ్యులకు ప్రకృతివ్యవసాయ మాస్టర్ ట్రెనర్ బాలి సత్యనారాయణ శుక్రవారం అవగాహన కల్పించారు. వేప, జిల్లేడు, ఆముదం, నల్లేరు, గన్నేరు, ఉమ్మెత్త, తదితర 25 రకాల ఆకులు, పచ్చిమిర్చి పోగాకు, వెల్లుల్లి కలిపి ద్రావణాలు తయారు చేశారు. ఈద్రావణాన్ని అన్నిరకాల పంటలకు వినియోగించుకోవచ్చని తెలిపారు. సంభోది బృందం నాయకురాలు ఎస్.పద్మిని, మండల యాంకర్లు బూరాడ శ్రీనివాసరావు, ఆర్.అప్పలనాయుడు, ఐసీఆర్పీ రాము పాల్గొన్నారు.

నేడు 'గడప గడపకు మన ప్రభుత్వం'

దత్తిరాజేరు: చౌదంతివలసలో శనివారం సాయంత్రం 'గడప గడపకు మన ప్రభుత్వం' నిర్వహించనున్నట్లు ఎంపీపీ గేదెల సింహాద్రిఅప్పలనాయుడు శుక్రవారం తెలిపారు. ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య ఇంటింటికీ వెళి పథకాలను వివరించి, ప్రజల సమస్యలు తెలుసుకుంటారని చెప్పారు. మండల అధికారులు, స్థానిక సచివాలయ సిబ్బంది పూర్తి సమాచారంతో హాజరు కావాలని కోరారు.

ఆరోగ్య ఆంధ్రానే లక్ష్యం



చీపురుపల్లిరూరల్(గరివిడి): తాటిగూడ గ్రామంలోని శిబిరంలో మహిళకు మందుల కిట్ అందజేస్తున్న ఎంపీ బెల్లన చంద్రశేఖర్



జామి: కలగాడలో శిబిరాన్ని సందర్శిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, జేసీసీ చైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి



చీపురుపల్లి: చీపురుపల్లి సచివాలయం-4 వద్ద పౌష్టికాహార స్టాల్స్‌ను పరిశీలిస్తున్న నాయకులు, ప్రజాప్రతినిధులు



శృంగవరపుకోట: దారపర్తిలో ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి వచ్చిన గిరిజన మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు



గుర్ల: గూడేంలో వృద్ధురాలికి కళ్లద్దాలు అందజేస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ తనయుడు సందీప్



మెరకముడిదాం: కొండలావేరులో వైద్యపరీక్షలు చేయించుకుంటున్న డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రమణరాజు



మెంటాడ(గజపతినగరం రూరల్): తుమ్మికాపల్లిలో వృద్ధురాలికి మందులు అందజేస్తున్న జెడ్పీటీసీ గార తవుడు



వేపాడ: వీలుపర్తి శిబిరంలో వైద్యసేవలను పరిశీలిస్తున్న ఎంపీపీ సత్యవంతుడు, తదితరులు



బొండపల్లి: రాచకిండాంలో వృద్ధురాలికి కళ్లద్దాలు అందజేస్తున్న ఎంపీపీ చలంనాయుడు,అధికారులు



గంట్యాడ: కొర్లాంలో వృద్ధుడికి మందులు అందజేస్తున్న ఎంపీపీ హైమావతి, జెడ్పీటీసీ నరసింహమూర్తి



గుర్ల: గూడేం గ్రామంలో వైద్యసేవలపై ఆరా తీస్తున్న ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబు



కొత్తవలస: వీరభద్రపేటలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రదర్శనను తిలకిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

సంపూర్ణ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ప్రజాప్రతినిధులు, నాయకులు అన్నారు. చీపురుపల్లి, గజపతి నగరం, ఎస్. కోట నియోజకవర్గాల్లోని పలుగ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వైద్యశిబిరాలు నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు శిబిరాలను సందర్శించారు.

– సాక్షి నెట్‌వర్క్